పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్

1500 కోట్లు వెచ్చించి కరెంట్ ఉచితం అందిస్తున్న రాష్ట్ర తెలంగాణ

అనుక్షణం ప్రజలకు అండదండలుగా ఉంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం

జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 18,23)వాయిస్ టుడే: జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం, బొంకూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 5 లక్షల 70 వేల నిధులతో నిర్మించిన యాదవ సంఘం ప్రారంభించి, అనంతరం చిల్వకోడూర్, 2 కోట్ల నిధులతో చెక్ డ్యాం, మహిళ భవనం నిర్మాణానికి శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, షాదీ ఖాన, సిసి రోడ్లు, గంగపుత్ర సంఘ భవనం, క్రీడా ప్రాంగణం ప్రారంభించి , బిబి రాజ్ పల్లె గ్రామం కోటి రూపాయల పైచిలుకు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేసి, బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలను సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఎవరెన్ని మాట్లాడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మన ప్రభుత్వం వచ్చి ఎనిమిది సంవత్సరం నడుస్తున్నది. ఈ ఎనిమిది సంవత్సరాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఆలోచన చేసినా ఏ కార్యక్రమం తీసుకొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మెజారిటీ రైతాంగం కోసం సకలజనుల కోసం అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఈ విషయం అందరికీ తెలుసు. ఒక మాటలో చెప్పాలంటే ఇది ఎంతో అనుభవంతో ప్రజల కష్టసుఖాలు తెలిసినటువంటి నాయకులకే ఇటువంటి కార్యక్రమాల అమలు చేయడం సాధ్యమవుతుంది. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇక్కడ ఏవిధమైనటువంటి కష్టాలు నష్టాలు, ఇబ్బందులు ఉండేవి ఈ ప్రాంత ప్రజలకు తెలుసు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయి తక్కువ సమయమే అయినప్పటికీ అద్భుతమైనటువంటి విజయాలు సాధించిన అటువంటి ఘనత బీఆర్ఎస్ పార్టీ మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. గత ప్రభుత్వ పాలన లో 65 ఏళ్లుగా ఎదురుచూసిన కాని కరెంట్ రాలేదు కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 6 నెల కరెంట్ వచ్చింది రెండేళ్లకు 24 గంటలు వచ్చింది. 24 గంటలు ఉచిత కరెంటు ఉచితంగా వచ్చే కరెంటు కావచ్చు అని అనుకుంటారు అలాకాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సోదరులు పక్షాల ప్రతి, అనుక్షణం ప్రజలకు అండదండలుగా ఉంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్,ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి, ఒక విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి, అందుకే సంవత్సరానికి 1500 కోట్లు చెల్లించి రైతులకు ఉచిత కరెంట్ అందించడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒకటే మాట చెప్పారు రాష్ట్రంలో ఉన్నటువంటి కోటి ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని సంకల్పంతో వారు చేసిన ప్రయత్నం ఫలించింది. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎన్నిసార్లు ఎన్ని కార్యక్రమాల అమలు అవుతున్నాయి, అదేవిధంగా చదువుకు సంబంధించి రెసిడెన్షియల్ స్కూల్స్ కావచ్చు. అనేక వర్గాలకు పెన్షన్లు ఇచ్చే విషయం కావచ్చు ఇవన్నీ కూడా ఎక్కడా కూడా అటువంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేవు, కేంద్రంలో మోదీ అధికారంలోకి రాకముందు రూ 400 ఉన్న సిలిండర్ ధర ఈ రోజు రూ 1200లకు చేరుకుందని మంత్రి గుర్తు చేశారు. పెరుగుతున్న సిలిండర్ ధరల కారణంగా ప్రజలకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. పెరుగుతున్న సిలిండర్ ధరలు, నిత్యవసర సరుకుల పెరుగుదల నేపథ్యంలో ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం ఉన్నది. ఈ ధరల పెరుగుదల వలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అని మంత్రి తెలిపారు.

యూనియన్ కొమురయ్య తనయుడు గోపికి కన్నీటి వీడ్కోలు

మృతదేహంపై ఎర్రజెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ నాయకులు

అంతిమ యాత్రలో పాడేమోసిన కూనంనేని, సాజీర్ పాషా

కొత్తగూడెం, ఆగస్ట్ 18 (వాయిస్ టు డే): బొగ్గుగని కార్మిక మాజీ నేత, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి యూనియన్ కొమరయ్య కుమారుడు మనుబోతుల గోవర్ధన్కు సిపిఐ, ఏఐటియుసి శ్రేణులు కన్నీటి విడ్కోలు పలికారు. అనారోగ్యంతో బాదపడుతూ గురువారం ఆయన సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో మృతిచెందగా అంత్యక్రియలు పట్టణంలోని రైటర్ బస్తిలో సందర్శనార్థం ఉంచారు. శుక్రవారం జనసందోహం నడుమ గోపి అంతిమయాత్ర జరిగింది. తొలుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు గోపి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలే నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ మనుబోతుల కుటుంబం కార్మిక, ప్రజా సేవకు అంకితమయ్యారని, బొగ్గుగని కార్మిక నేతగా కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టిన కొమరయ్య తనయుడిగా గోవర్ధన్ తండ్రి ఆశయాలకు అనుగుణంగా కార్మికవర్గానికి సేవలందించారని, సింగరేణి సంస్థలో అధికారి హోదాలు ఉన్నప్పటికి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడని కొనియాడారు. గోవర్ధన్ బార్య శైలజ వైద్యురాలిగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. కొమురయ్య, గోపీనాథ్ ఆశయాల సాధనకోసం పార్టీ, యూనియన్ శ్రేణులు పునరంకితం కావాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మిర్యాల రంగయ్య, కె.రాజకుమార్, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జున్రావు, గనిగళ్ళ వీరస్వామి, వంగా వెంకట్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, బరిగెల సంపూర్ణ, బానోతు గోవిందు, గెద్దాడు నగేష్, కె.రత్నకుమారి, బానోతు గోవిందు, జె.గట్టయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బరిగెల భూపేష్, కొచ్చెర్ల జోసఫ్, కొరిమి సురేష్, జేర్పుల ఉపేందర్ సిపిఎం, కాంగ్రెస్, టిజెఎస్, టిఆర్ఎస్ నాయకులు, అనుబంద కార్మిక సంఘాల ఉన్నారు.

సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

గంభీరావుపేట ఆగస్టు 18 (వాయిస్ టుడే ప్రతినిధి): గంభీరావుపేట మండలంలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ గారు ప్రారంభించి, పలు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించి పిఆర్సి కమిటీని నియమించాలని, ప్రతి పాఠశాలలో స్కావెంజర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పంతులవారి శంకర్ , మండల అధ్యక్షులు ఎర్ర ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా బాధ్యులు జీడి రవీందర్ లు పాల్గొన్నారు.

మృతుడు మురళీకృష్ణకు JMS కంపెనీ 90 లక్షలు అర్థిక సాయం...!

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 18 (వాయిస్ టుడే) గోదావరిఖని 11inc లైన్ లో మధ్యాహ్నం రెండు గంటలకు బుల్లెట్ షిఫ్టులో సుమారు రాత్రి 10 గంటలకు జై మైనింగ్ సర్వీస్ కంపెనీకి చెందిన కార్మికుడు మురళీ కృష్ణ.39 వ లెవెల్ 21వ రేస్ పని స్థలంలో సైడ్ వాల్ కూలి అక్కడికక్కడే చనిపోయాడు నిన్న రాత్రి జిడికె లెవన్ ఇంక్లయిన్ లొ బులిట్ షిఫ్ట్ లొ జరిగిన ప్రమాధం చని పొయిన మురళి కృష్ణ కుటుంబానికి...మృతుడు పని చేసిన JMS కంపెనీ యాజమాన్యం 90 లక్షల రూపాయల అర్థిక సహయం అందించటానికి ఆంగీకరించింది... యూనియన్ నాయకులు గంధ్ర దామోదర్ రావు, టి. రాజా రెడ్డి, పి.ధర్మపురి, యాదగిరి సత్తయ్య తదితరులతో పాటు అధికారులతో జరిపిన చర్చల ఫలితంగా ఈ సహాయం అందించటానికి JMS యాజమాన్యంతో నిర్ణయం జరిగింది...దీంతో కృష్ణ పార్థివ దేహన్ని అతని స్వస్థలం ఖాజీ పేటకూ తరలిస్తున్నారు..

గిరిజన విద్యార్థిని కొర్సా లక్ష్మిని అభినందించిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్18 (వాయిస్ టు డే): హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ విశేషమైన విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఐఐటీ పాట్నాలో సీటు పొందిన కొర్సా లక్ష్మి నీ అభినందించారు. దుమ్ముగూడెం మండలం కాటాయగూడ గ్రామానికి చెందిన "కోర్సా లక్ష్మి"తో శుక్రవారం దత్తాత్రేయ టెలిఫోన్ ద్వారా మాట్లాడి అభినందనలు తెలిపారు. లక్ష్మిని హరియాణా రాజ్ భవనకు వచ్చి ఆతిధ్యం స్వీకరించాలని గవర్నర్ కోరారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని దత్తాత్రేయ భరోసా కల్పించినట్లు అధికారులు తెలిపారు. గిరిజన దంపతులైన కన్నయ్య, శాంతమ్మ దంపతులకు జన్మించిన కొర్సా లక్ష్మి బీద కుటుంబంలో జన్మించినప్పటికీ నిరక్షరాస్యతను ఎదిరించి, ప్రతిష్టాత్మకమైన ఐఐటీ పాట్నాలో సీటు సాధించింది. ఈ విషయమై దత్తాత్రేయ సంతోషం వ్యక్తం చేశారు. లక్ష్మి తండ్రి సమీప గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఐస్ క్రీంలు విక్రయించి, కుటుంబాన్ని పోషిస్తున్నారాని, ఆమె తల్లి గారు ఇంటిని చూసుకుంటుందని, వారికి విద్య లేకపోయినా, కోర్సా లక్ష్మిని తల్లిదండ్రులు ఆమెకు జీవితంలో రాణించడానికి అన్ని అవకాశాలను అందించాలన్న తాపత్రయాన్ని, నిరాశపర్చకుండా భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉన్నత విద్యా సంస్థలో సీటు సంపాదించిన లక్ష్మి తల్లిదండ్రుల కలలను నిజం చేయడం అభినందనీయమని శ్రీ దత్తాత్రేయ గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక గురుకులంలో 7వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించిన లక్ష్మికి తన చదువు పట్ల ఉన్న నిబద్ధత ఫలితంగా ఆమె పదో తరగతి పరీక్షలలో 10/10 జి పి ఎ ని సాధించడం గర్వకారణమని, 2021-23 విద్యా సంవత్సరంలో, లక్ష్మి తన ఇంటర్మీడియట్ (ఎం పీసీ) పరీక్షలలో 1000కి 992 ర్యాంకు సాధించడం, భద్రాచలం ట్రైబల్ గురుకుల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి ఓ ఈ)లో నైపుణ్యం కలిగిన బోధకుల మార్గదర్శకత్వంలో ఆమె జే ఈ ఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్డ్ కోసం అహర్నిశలు కష్టపడి చదివి ఇటీవల జరిగిన జే ఈ ఈ అడ్వాన్స్డ్ పరీక్షలో 1371వ ర్యాంక్ సాధించి, ఐఐటి పాట్నాలో బీటెక్ (ఈ ఈ ఈ) లో సీటు సంపాదించడంపై తెలుగు బిడ్డగా మనందిరికీ గర్వకారణమని బండారు దత్తాత్రేయ కొనియాడారు. లక్ష్మి సాధించిన విజయాలు ప్రతిచోటా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, సవాళ్లతో కూడిన కుటుంబ నేపథ్యంలో కూడా శ్రేష్ఠతను సాధించడానికి అవధులు లేవని రూపిస్తుందని, తన ప్రతిభతో లక్ష్మి అందరి మనసులు గెల్చుకుందని, ఐఐటీ పరీక్షల్లో ఆమె అసాధారణ ప్రతిభ కనబర్చినందుకు భవిష్యత్తులో లక్ష్మి తన ప్రతిభతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్టు శ్రీ దత్తాత్రేయ గారు తెలిపారు.

కామారెడ్డి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి

కామారెడ్డి పట్టణం ఆగస్టు 18 (వాయిస్ టుడే): శుక్రవారం రోజున ఉదయం.10.00 గంటలకు కామారెడ్డి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.373.జయంతి కి ముఖ్య అతిథిగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాపరాములు, నేత మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.18.08.1650. వ సంవత్సరంలో కిలా షాపూర్ గ్రామంలో వరంగల్ జిల్లా జన్మించినాడు ఆయన పినతనములోనే తండ్రి మరణించినాడు పాపన్న గౌడ్ ను తల్లి అనేక కష్టాలు పడి పెంచింది చిన్నతనం నుండి అగ్రకులాల భూస్వాముల ఆధిపత్య పోరులను వ్యతిరేకించాడు వారి ని వ్యతిరేకించాలంటే నాకు ఒక్కరితో సాధ్యం కాదని సబ్బండ వర్గాలను ఏకం చేసి పినతనంలో ఉన్న స్నేహితులను కలుపుకొని చాకలి సర్వన్న మంగలి సాయన్న దూదేకుల పీర్ మహమ్మద్ కుమ్మరి గోవిందు జక్కుల పెరుమండ్లు వీరందరినీ ఏకం చేసి 12 మంది నుండి 200 మంది సైన్యాన్ని తయారు చేసుకొని మరి కొంత సైన్యాన్ని 12 వేలకు వరకు విస్తరించుకొని గిరిల్ల సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు అగ్రకులాల భూస్వాముల గడియలపై వ్యాపా రూల కూటాలపై దాడి చేశారు సంపదను పంచిపెట్టాడు సహాయం చేశాడు గడిలో బందీలుగా ఉన్న బహుజనుల వేలాది మందిని వారిని బయటకు తీసుకొచ్చారు వెయ్యిల ఎకరాలలో ఈత చెట్లను తాటి చెట్లను జీలుగు చెట్లను నాటించారు బహుజనులకు కులవృత్తులను ఏర్పాటు చేశారు ఫిలాసపూర్లో అతిపెద్ద కోటను ఏర్పాటు చేసుకున్నారు అగ్రవర్ణాల రాజులు మొగులాయి రాజుల ను చేతులు కలుపుకొని. 1706.లో పాపన్న పై తిరుగుబాటు చేశారు యుద్ధం చేయలేక పోవడం లేక ధైర్యం లేక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ రాజుగా ప్రకటించారు అదేవిధంగా చిన్నచిన్న రాజ్యాలను యుద్ధం చేసి ఆక్రమించారు ఒక రాజు కు ఉండవలసిన సైన్యాన్ని మరియు అశ్వ యాగం వరకు సంపాదించారు మరియు వరంగల్ కోటను బోనరి కొల్లాపూర్ ను తన ఖాతాలో వేసుకున్నారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు.నేత బిసి సంఘం.జిల్లా ఉపాధ్యక్షులు.ఆజి అబ్దుల్ హాజీ. అంబేద్కర్.సంఘం గౌరవ.అధ్యక్షులు. కొత్తపల్లి మల్లన్న కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకట్ గౌడ్. బీసీ సంక్షేమ సంఘం.జిల్లా వర్కింగ్.ప్రధాన కార్యదర్శి.ఎం సాయగౌడ్. బిసి కుల బాంధవులు పాల్గొన్నారు.

ఖమ్మం ఈస్టటిక్స్ -2023 పురస్కారాలకు ఆహ్వానం!



భద్రాచలం, ఆగస్ట్ 18 (వాయిస్ టు డే): ఖమ్మం ఈస్ట టిక్స్ -2023 పురస్కారాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు నిర్వాహకులు మువ్వా శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. 2023 అవార్డుల కోసం కవితా సంపుటలను, కథలను ఆహ్వానిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మూడు ఉత్తమ కథలను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేలు రూపాయలు, మూడవ బహుమతిగా 10 వేల రూపాయలు అందచేస్తామని ఆయన వెల్లడించారు. ఉత్తమ కవితా సంపుటి కి 40 వేల రూపాయల నగదు బహుమతి ఉంటుందనీ తెలిపారు. విజేతలకు నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రం, ప్రత్యేక సత్కారం ఉంటుందనీ మువ్వా తెలిపారు.

కవితా సంపుటి 2022 ఏప్రిల్ నుండి 2023 మార్చి నెల మధ్య కాలం లో ప్రచురితమై ఉండాలనీ అన్నారు. కనీసం 25 కవితలకు తగ్గకుండా సంపుటి ఉండాలనీ ఆయన సూచించారు. పురస్కారం కోసం కవితా సంపుటి నీ నాలుగు ప్రతులను పంపాల్సి ఉంటుందనీ ఆయన చెప్పారు. పోటీకి పంపే కథలు కేవలం ఈ పురస్కారం కోసం మాత్రమే రాసినవై ఉండాలనీ అన్నారు. ఏ ఇతర పోటీకీ పంపలేదని రచయిత ధృవీకరిస్తూ హామీ పత్రం జతచేయ్యాలనీ అన్నారు. కథ ప్రచురణ నాలుగు ప్రతులను, యూనికోడ్ సాఫ్ కాపీని పంపాలనీ మువ్వా చెప్పారు. మెయిల్ కు పంపుతూ నాలుగు హార్డ్ కాపీ ప్రతులను పోస్ట్ లో కూడా పంపాలనీ అన్నారు. ఖమ్మంలో నవంబర్ నెల లో జరిగే వేడుకలో అవార్డుల ప్రదానం ఉంటుందనీ మువ్వా శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవార్డుల కోసం కథలు కవితా సంపుటలను 2023 ఆగస్ట్ 31 తేదీ లోపు క్రింది చిరునామాకు పంపాల్సిఉంటుందని చెప్పారు. కవితా సంపుటులు, కథలు పంపాల్సిన చిరునామా. ఖమ్మం ఈస్థటిక్స్ సాహిత్య పురస్కారాలు హార్వెస్ట్ స్కూల్, 5-7-200/11 పాకబండ బజార్, ఖమ్మం-507003 ఫోన్ : 9849114369.
Khammamaesthetics@gmail.com

నూతన హోటల్‌ను ప్రారంభోత్సవం చేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్

పలు వ్యాపార రంగాలు ఎన్నుకొని యువత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్: ఈ రోజు కొండాపూర్ డివిజన్ సిద్ధిక్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రదర్స్ అడ్డా హోటల్ ను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బ్రదర్స్ అడ్డా హోటల్ యాజమాన్యం మహేష్, రామ్ కు శుభాభినందనలు తెలియజేశారు. యువత సరికొత్త ఆలోచనలతో, వ్యాపారపరమైన అడుగులు వేస్తూ, నలుగురికి ఉపాధి కల్పిస్తూ, ముందుకు సాగాలని కోరారు. యువతరం కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా వ్యాపార రంగంలో అడుగులు వెయ్యాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ అభిలాషించారు. ఈ నూతన హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సిద్ధిక్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ బసవ రాజు, చారీ, యాదయ్య గౌడ్, సాగర్ చౌదరి, ఆనంద్ చౌదరి, వినోద్ యాదవ్, రవి యాదవ్, కుమార్, డి. దిలీప్ కుమార్, ఎమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్ వాడి యూనియన్లతో సమావేశం

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్ప ర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ) టీఎన్జీవో, మినీ అంగన్వాడి, సిఐటియు, ఏ ఐ టి యు సి యూనియన్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు మంత్రి. ప్రధానంగా రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఇన్సూరెన్స్, పి ఆర్ సి, కారుణ్య నియామకాలు, మినీ అంగన్వాడి సెంటర్లను ప్రధాన అంగన్ వాడి సెంటర్లుగా మార్చడం, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు పదోన్నతుల్లో సర్వీసు నిబంధనలను సడలించాలని, టి.ఏ,డి ఏ లను చెల్లించాలని, సూపర్ వైజర్ ల నియామకలను పరీక్షల ద్వారా కాకుండా సీనియార్టీ ప్రతిపాదన అవకాశం కల్పించాలని, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని మంత్రి సత్యవతి రాథోడ్ వారు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ గారి నేతృత్వంలోని ప్రభుత్వం అంగన్‌వాడీలకు అండగా నిలిచిందని లిరాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ లి స్పష్టం చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అందులో మీ పాత్ర గొప్పదని అభినందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వేతనాలను పెంచామన్నారు. ఇకపై ప్రతి నెల అంగన్వాడీ టీచర్ల కు 14వ తేదీన జీతాలు వచ్చేలా అందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. అంగన్వాడీలో త్వరలో బ్రిడ్జి కోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా సమ్మర్ లో సెలవుల నేపథ్యంలో టేక్ హోమ్ రేషన్ విధానం అమలు చేస్తామని పేర్కొన్నారు. అంగన్ వాడిలకు ఇన్సూరెన్స్ కవరేజీ తో పాటు హెల్త్ కార్డు సౌకర్యం తో పాటు, పెండింగ్ బిల్లుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని యునిసెఫ్ అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు కొనియాడిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తారని తెలియజేశారు.